క్లుప్తంగా

పరామర్శ



హసీనాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి

పాకాల: దామలచెరువు మాజీ ఎంపీటీసీ హసీనాను చంద్రగిరి ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పరామర్శించారు. హసీనా భర్త అహ్మద్‌బాషా శుక్రవారం మృతిచెందారు. విషయం తెలిసి ఎమ్మెల్యే శనివారం ఆమె నివాసానికి చేరుకుని ఓదార్చి సంతాపం వ్యక్తం చేశారు. ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.

పార్టీ బలోపేతానికి కృషిచేయండి



మోహిత్‌రెడ్డిని సన్మానిస్తున్న నేతలు

ఎర్రావారిపాళెం(భాకరాపేట): గ్రామ పంచాయతీ వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు పార్టీ బలోపేతానికి కృషిచేయాలని చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఉదయం బోడేవాండ్లపల్లె వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు రవి, సర్పంచ్ మధుసూదనరెడ్డి కలిసి పాకాల పర్యటనలో ఉన్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని కలిసి పార్టీ అధ్యక్షుడు నియమించినందుకు దుశ్శాలువతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

రైతులు బాగుండాలి!



భోజనాలు వడ్డిస్తున్న నేతలు

పాకాల: దామలచెరువు వారపు సంతలో రైతుల బాగుండాలనే ఉద్దేశంతో చంద్రగిరి ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి భోజనాన్ని సరఫరా చేశారు. శనివారం మండల వైఎస్సార్‌సీపీ నాయకులు సంతలోని సన్న, చిన్నకారు రైతులకు, వ్యాపారస్తులకు భోజనాన్ని అందజేశారు.

సద్వినియోగం చేసుకోండి

తిరుపతి కల్చరల్: విపశ్యన అంతర్జాతీయ ధ్యాన కేంద్రం ఆధ్వర్యంలో అక్టోబర్ 14 నుంచి 25వ తేదీ వరకు మామండూరు, కుక్కలదొడ్డి వద్దనున్న కేశవరెడ్డి స్కూల్లో నిర్వహించే ఉచిత విపశ్యన ధ్యాన శిక్షణ శిబిరాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకుడు నందకిషోర్ తెలిపారు. శనివారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వివరాలకు 918985065050, 9959060644 నంబర్లను సంప్రదించాలన్నారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు



దుకాణంలో తనిఖీ చేస్తున్న అధికారులు

తిరుపతి క్రైమ్: జిల్లాలోని ఎరువులు, క్రిమిసంహారక మందుల దుకాణాల్లో శనివారం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు తనిఖీ చేశారు. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ జిల్లా అధికారి ఈశ్వర్‌రెడ్డి తెలిపిన వివరాల మేరకు.. తమ శాఖతో పాటు అగ్రికల్చర్ శాఖ ఆధ్వర్యంలో మూడు బృందాలు జిల్లా అంతటా ఏకకాలంలో దాడులు నిర్వహించాయన్నారు. ఏర్పేడు, పుత్తూరులో నాలుగు ఎరువులు, క్రిమిసంహారక మందుల దుకాణాలను తనిఖీ చేశామని చెప్పారు. చిత్తూరులోని దుకాణాల్లో కూడా తనిఖీ చేసి అవసరమైన వారికి నోటీసులు జారీ చేశామన్నారు.

ముగిసిన కోదండరాముని పవిత్రోత్సవాలు



తిరుపతి కల్చరల్: కోదండరామస్వామి వారి ఆలయంలో మూడు రోజులుగా జరుగుతున్న పవిత్రోత్సవాలు శనివారం ఘనంగా ముగిశాయి. చివరి రోజు శనివారం ముందుగా యాగశాలలో వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సీతారామలక్ష్మణుల ఉత్సవ మూర్తులకు స్నపన తిరుమంజనం నిర్వహించారు. సాయంత్రం సీతారామలక్ష్మణులు బంగారు తిరుచ్చిపై ఆలయ మాడ వీధుల్లో విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. యాగశాలలో పూర్ణాహుతి, ఉత్సవమూర్తులను, ప్రధాన కుంభాన్ని విమాన ప్రదక్షిణంగా సన్నిధికి వేంచేపు చేసి కుంభాఆవాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ డెప్యూటీ ఈఓ నాగరత్న, ఏఈఓ పార్థసారథి, వైఖానస ఆగమ సలహాదారు మోహన రంగాచార్యులు, కంకణ భట్టార్ ఆనందకుమార్ దీక్షితులు, సూపరింటెండెంట్ రమేష్ పాల్గొన్నారు.

ప్రజాదరణ చూసి ఓర్వలేకే విమర్శలు

- గడప గడపలో
- ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి



సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే భూమన, మేయర్ శిరీష

తిరుపతి మంగళం: దేశమే మెచ్చేలా సంక్షేమ పథకాలు అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేకే ప్రతిపక్ష నేతలు చంద్రబాబు, పవన్‌కల్యాణ్ విమర్శలు చేస్తున్నారని తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి అన్నారు. తిరుపతి 9వ డివిజన్ కొర్లగుంటలో శనివారం కార్పొరేటర్ ఆదం లీలావతి, మాజీ సర్పంచ్ ఆదం సుధాకర్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు చోటాబాయ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కరుణాకరరెడ్డి, మేయర్ డాక్టర్ శిరీష, నేత దొడ్డారెడ్డి సిద్ధారెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. గడప గడపకు ఎమ్మెల్యే వెళ్లి సంక్షేమ లబ్ధిని వివరించి బుక్‌లెట్లను అందజేశారు. ఎమ్మెల్యేకు బ్రహ్మరథం పట్టిన మహిళలు మళ్లీ జగనన్నను సీఎం చేసుకోవడం మా బాధ్యత అని చెప్పారు. టీటీడీ కోదండరామ పాఠశాలలో తన బిడ్డకు సీటు ఇప్పించాలని కొర్లగుంటకు చెందిన మల్లీశ్వరి ఎమ్మెల్యేను కోరగా సీటు ఇవ్వాలని టీటీడీ డీఈఓను ఆయన ఆదేశించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమ పథకాలను ప్రజల ఇంటికే చేర్చి జగనన్నకు మంచి పేరు తీసుకొస్తున్నారన్న అక్కసుతో పవన్‌కల్యాణ్ వలంటీర్లపై అనుచిత వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. వలంటీర్లను నోటికి వచ్చినట్లు మాట్లాడితే వారికి ప్రజలే సరైన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కార్పొరేటర్లు పుల్లూరు అమరనాథ్‌రెడ్డి, టి.మునిరామిరెడ్డి, కోఆప్షన్ సభ్యురాలు శ్రీదేవి, 7వ డివిజన్ అధ్యక్షుడు చిమట రమేష్, టౌన్‌బ్యాంక్ డైరెక్టర్లు వేమూరి జ్యోతిప్రకాష్, వెంకటేష్‌రాయల్, పార్టీ నేతలు పాముల రమేష్‌రెడ్డి, శివకుమార్ రాయల్, మద్దాలి శేఖర్‌రాయల్, కంకణాల రమేష్, ధనశేఖర్, నాథముని, పాండురాయల్, రాజురాయల్, వసంతమ్మ, భారతి, అను, రమణమ్మ పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో ప్రజల ముంగిటకే సేవలు

- ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి



లబ్ధిదారులతో ఎమ్మెల్యే భూమన, మేయర్ శిరీష, కమిషనర్ హరిత, అభినయ్‌రెడ్డి

తిరుపతి తుడా: గాంధీజీ కన్న గ్రామ స్వరాజ్యం కలలను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వార్డ్ సచివాలయ, వలంటీర్ల వ్యవస్థతో సాకారం చేశారని తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి అన్నారు. స్థానిక 3, 4 పోస్టల్ కాలనీ, 25, 28 ప్రకాశం రోడ్డు, 37వ డివిజన్ గాంధీ భవన్లో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే భూమన మాట్లాడుతూ ప్రజలకు పక్కాగా ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలు అందించే లక్ష్యంతో జగనన్న సురక్ష క్యాంపులను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పేదలంటే గిట్టని చంద్రబాబుకు పేదలే పరమావధిగా భావించే జగనన్నకు ఎంత తేడానో ప్రజలు గుర్తించాలన్నారు. చంద్రబాబు మాయమాటలను ప్రజలు నమ్మరని గుర్తుచేశారు. మేయర్ శిరీష, కమిషనర్ హరిత మాట్లాడుతూ జగనన్న సురక్షను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. డిప్యూటీ మేయర్లు భూమన అభినయ్, ముద్రనారాయణ, స్టాండింగ్ కమిటీ మెంబర్లు ఎస్.కె.బాబు, తమ్ముడు గణేష్, నరసింహచారి, కార్పొరేటర్లు రామస్వామి వెంకటేశ్వర్లు, పొన్నాల చంద్ర, గీత, నరేంద్ర, కో ఆప్షన్ సభ్యులు ఇమామ్ సాహెబ్, శ్రీదేవి, గంగమ్మ గుడి చైర్మన్ కట్టా గోపి యాదవ్, అదనపు కమిషనర్ సునీత, ఉప కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

కుప్పం బాదూరులో జగనన్న సురక్ష



ధ్రువీకరణ పత్రాలను అందజేస్తున్న ఎంపీపీ

రామచంద్రాపురం: కుప్పంబాదూరులో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఇందులో 693 సర్టిఫికెట్లు అందజేసినట్లు ఎంపీపీ ఏవీ బ్రహ్మానందరెడ్డి తెలిపారు. మిట్టకండ్రిగలో జరిగిన ఫ్రీ హెల్త్ చెకప్ క్యాంపును ఆయన పరిశీలించారు. జెడ్పీటీసీ ఢిల్లీరాణి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీడీఓ మహ్మద్‌రఫీ, తహసీల్దార్ చిన్న వెంకటేశ్వర్లు, రాయలచెరువు సర్పంచ్ మురగయ్య, జిల్లా అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ రఘునాథరెడ్డి, పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ రామచంద్రారెడ్డి, ఎంపీటీసీ కృష్ణవేణమ్మ, డివిజన్ అధ్యక్షుడు బాబుయాదవ్, నేతలు శేషాద్రిరెడ్డి, భూపతిరెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ సెంథిల్‌కుమార్, భాస్కర్‌రెడ్డి, మారయ్య పాల్గొన్నారు.

ఘనంగా నూతన కమిటీ ప్రమాణస్వీకారం



నూతన కమిటీచే ప్రమాణ స్వీకారం చేయిస్తున్న ఎమ్మెల్యే భూమన

- టీటీడీ రెగ్యులర్, రిటైర్డ్ ఉద్యోగులకు త్వరలో ఇంటిస్థలాలు
- ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి

తిరుపతి కల్చరల్: టీటీడీ రిటైర్డ్ ఉద్యోగుల నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం శనివారం రిటైర్డ్ ఉద్యోగుల సంఘ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి హాజరై నూతన కార్యవర్గంచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ టీటీడీ రిటైర్డ్ ఉద్యోగులకు, ప్రస్తుత రెగ్యులర్ ఉద్యోగులకు ఇంటి స్థలాలు త్వరలో ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ద్వారా ఇప్పిస్తామని తెలిపారు. అలాగే టీటీడీ ఉద్యోగులకు ఆస్పత్రుల్లో మెరుగైన వైద్యం చేయించుకునేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. పెన్షనర్లకు రావాల్సిన అన్ని రకాల సౌకర్యాల ఏర్పాట్లలో తన వంతు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డిని టీటీడీ రిటైర్డ్ ఉద్యోగులు ఘనంగా సత్కరించి అభినందించారు. టీటీడీ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రెడ్డివారి ప్రభాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి తోట వెంకటేశ్వర్లు, కోశాధికారి తాటిపర్తి దాసు, వర్కింగ్ ప్రెసిడెంట్ సోమలపల్లి మునిరెడ్డి, కార్యదర్శి వేణుగోపాల్, మాజీ అధ్యక్షులు చెంగారెడ్డి, గోవిందరెడ్డి, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యంలో రాగులు

- మిక్సింగ్ చేసి సరఫరా చేస్తున్న డీలర్
- ఆగ్రహం వ్యక్తం చేసిన సర్పంచ్, కార్డుదారులకు న్యాయం



డీలర్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న కార్డుదారులు

తిరుపతి రూరల్: తిరుపతి రూరల్ మండలం వెంకటపతినగర్ పంచాయతీలో రేషన్ సరఫరా అస్తవ్యస్తంగా జరుగుతోందని శనివారం మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాగులు వంటి సరుకులను మిక్స్ చేసి లబ్ధిదారులకు ఇస్తున్నారని కొందరు మహిళలు రేషన్ బియ్యంను తీసుకువచ్చి వాపోయారు. ఇలాంటి బియ్యాన్ని ఎలా వండుకు తింటామని రేషన్ డీలర్ నాగరత్నమ్మ, ఎండీయూ ఆపరేషన్ శేఖర్‌ను ప్రశ్నిస్తే వారు దురుసుగా ప్రవర్తిస్తున్నారని, దాడికి తెగబడుతున్నారని ఆరోపించారు. రేషన్ డీలర్ సరఫరా చేసిన రాగులతో కలిసిన బియ్యంను శనివారం జగనన్న సురక్ష కార్యక్రమం వద్దకు తీసుకువచ్చి నిరసన తెలిపారు. సమస్యను సర్పంచ్ చిన్నియాదవ్‌కు వివరించారు. స్పందించిన ఆయన డీలర్ నాగరత్నమ్మను పిలిపించి మాట్లాడారు. తహసీల్దార్ టీవీ సుబ్రమణ్యం దృష్టికి సమస్యను విన్నవించారు. సరుకులను వెనక్కి తీసుకుని, నాణ్యమైన సరుకులు ఇవ్వాలని తహసీల్దార్ సుబ్రమణ్యం హెచ్చరించారు. సరుకులను మార్చి ఇస్తామని డీలర్ చెప్పారు.

నేటి యువతీ యువకులే జాతి నిర్మాతలు



మాట్లాడుతున్న మేయర్ డాక్టర్ శిరీష

తిరుపతి కల్చరల్: నేటి యువతీ యువకులే రేపటి జాతి నిర్మాతలని, దేశం కీర్తి పెంచాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని శ్రీపద్మావతి మహిళా వర్సిటీ వీసీ డాక్టర్ భారతి తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో మహిళా వర్సిటీలోని ఇందిరా గాంధీ ఆడిటోరియంలో శనివారం తిరుపతి జిల్లా యువ ఉత్సవం కనులపండుగగా నిర్వహించారు. వర్సిటీ డీన్ డాక్టర్ కాత్యాయిని, మేయర్ డాక్టర్ శిరీష మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తమ జ్ఞానాన్ని, సామర్థ్యాన్ని ప్రతిభని పెంచుకుని దేశ కీర్తిని పెంచాలని సూచించారు. ఈ సందర్భంగా పంచప్రాన్ అంశాలుగా ఐదు విభాగాలుగా యువతీ యువకులకు విద్యార్థులకి పోటీలు నిర్వహించారు. పంచప్రాన్ విజేతలకు జ్ఞాపికలు, బహుమతులు ప్రదానం చేశారు. అలాగే రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ స్వచ్ఛంద సంస్థగా ద్వితీయ స్థానం సాధించిన యోగా అసోసియేషన్ ఆఫ్ చిత్తూరు డిస్ట్రిక్ట్ అధ్యక్షుడు శ్రీనివాసులునాయుడిని రూ.50 వేల నగదు బహుమతిని అందజేసి సత్కరించారు. గురజాడ ఫౌండేషన్ అధ్యక్షుడు పి.హరికృష్ణారెడ్డి, మహర్షి అభ్యుదయ సేవా సంస్థ అధ్యక్షుడు జ్ఞానశేఖర్‌రెడ్డిలను సత్కరించారు. నెహ్రూ యువ కేంద్రం అకౌంట్ ఆఫీసర్ ఎంసీ.బాబురెడ్డి, యోగా గురువు బండి కుమార్, న్యాయమూర్తులు డాక్టర్ నారాయణస్వామి, రఘుపతి సుమన, శ్రీనివాసులు, శ్రీనివాసరాజు, ఎంఎస్.రాజు, దుర్గ, షాజహాన్ పాల్గొన్నారు.

రూరల్ ఎంఈఓలకు అభినందనలు



ఎంఈఓలకు శుభాకాంక్షలు చెబుతున్న నేతలు

తిరుపతి ఎడ్యుకేషన్: తిరుపతి రూరల్ మండల ఎంఈఓ-1, ఎంఈఓ-2లుగా బి.దేవరాజులురెడ్డి, కె.శంకరయ్య ఇటీవల బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు పాఠశాలల (అప్సా) సంఘం నేతలు శనివారం వారిని మర్యాదపూర్వకంగా కలిశారు. వారిని ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అప్సా అధ్యక్షుడు వి.సుబ్రమణ్యంరాజు, కార్యదర్శి ఎల్.రమేష్‌బాబు, కోశాధికారి పి.లోకేష్ పాల్గొన్నారు.

శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు



సాయి ధర్మతేజ, సముద్రఖని

తిరుమల: తిరుమల శ్రీవారిని శనివారం సినీ నటుడు సాయిధర్మ తేజ, నటుడు సముద్రఖని, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్, 14 రాష్ట్రాల ఐఎఫ్ఎస్ అధికారులు దర్శించుకున్నారు. వీరికి ఆలయ అధికారులు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. శ్రీవారి దర్శనం అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో పండితులు వేద ఆశీర్వచనాలు అందించారు.

అక్రమ కేసులు ఎత్తేయాలి

తిరుపతి కల్చరల్: రెండు నెలల నుంచి మణిపూర్‌లో జరుగుతున్న అల్లర్లను పరిశీలించడానికి వెళ్లిన ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జాతీయ ప్రధాన కార్యదర్శి రాజా, జాతీయ ఉపాధ్యక్షుడు నిషా సిద్ధు, అడ్వకేట్ దీక్ష దివేదిపై మణిపూర్ బీజేపీ ప్రభుత్వం అక్రమంగా బనాయించిన కేసులను ఎత్తివేయాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నేతలు శనివారం అన్నమయ్య సర్కిల్లో నిరసన తెలిపారు. సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు వి.జయలక్ష్మి, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నాయకురాళ్లు నదియా, అలివేలు, పార్వతి, అఖిల, ప్రియా, వరలక్ష్మి, సీహెచ్ శివ, పాల్గొన్నారు.

ముగ్గురికి రిమాండ్

తిరుపతి లీగల్: రెండు వేర్వేరు చోరీ కేసుల్లో ముగ్గురు నిందితులకు ఈనెల 27వ తేదీ వరకు రిమాండ్ విధిస్తూ తిరుపతి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వాణిశ్రీ శనివారం ఆదేశాలు జారీ చేశారు. తిరుమల శ్రీవారి ఆలయంలోని కొత్త హుండీలో ఈనెల 15 తేదీన రూ.5,600 అపహరణకు గురైంది. తిరుమల వన్ టౌన్ పోలీసులు కేసు దర్యాప్తు చేసి కర్నూలు జిల్లా కోసిగి మండలం, జంపాలపురానికి చెందిన జి.రామకృష్ణ అలియాస్ ఆనంద్‌ను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు. అలాగే తిరుమల వరాహ స్వామి గెస్ట్ హౌస్ సమీపంలో ఉచిత బస్సులో సెల్‌ఫోన్‌ను అపహరించిన కేసులో అనంతపురం జిల్లా హిందూపురం మండలం, కిరికస్‌కు చెందిన సి.వెంకటరమణ, కర్నూలు జిల్లా ఆలహరికి చెందిన ఎస్.ఎ త్రిస్వామిలను తిరుమల టూటౌన్ పోలీసులు అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు.

అపూర్వ కలయిక



తిరుపతి కల్చరల్: ఎస్వీ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ చదివిన 1994-98 బ్యాచ్ విద్యార్థులు 25 ఏళ్ల తర్వాత కళాశాలలో శనివారం కలిసి ఆత్మీయ సమ్మేళనంలో ఉత్సాహభరితులయ్యారు. గురువులను ఘనంగా సత్కరించారు. ప్రతిఒక్కరూ గత స్మృతులను తలుచుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు.

జైలు అదాలత్‌లో నాలుగు కేసుల పరిష్కారం

తిరుపతి లీగల్: తిరుపతి సబ్ జైల్లో శనివారం జరిగిన జైలు అదాలత్‌లో నాలుగు కేసులు పరిష్కారమయ్యాయి. తిరుపతి ప్రిన్సిపల్ జూనియర్ జడ్జి వాణిశ్రీ కేసులను పరిష్కరించారు. తిరుమల టూ టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన మూడు చోరీ కేసులను, తిరుమల వన్ టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన ఒక చోరీ కేసును న్యాయమూర్తి పరిష్కరించారు. నాలుగు కేసుల్లోని నలుగురు నిందితులను న్యాయమూర్తి విచారించి జ్యుడిషియల్ కస్టడీ కాలాన్ని శిక్షగా పరిగణించి వారిని విడిచిపెట్టాలని ఉత్తర్వులు జారీ చేశారు.

మాతృశ్రీ విద్యార్థులకు అభినందనలు



విద్యార్థులు, తల్లిదండ్రులతో సుధాకర్‌నాయుడు

తిరుపతి ఎడ్యుకేషన్: తిరుపతి రైల్వేకాలనీలోని మాతృశ్రీ పాఠశాల విద్యార్థులు జి.నీరజ, డి.తేజ ట్రిపుల్ ఐటీలో ప్రవేశం పొందారు. పాఠశాలలో శుక్రవారం అభినందన సభ ఏర్పాటుచేశారు. ట్రిపుల్ ఐటీలో ప్రవేశం పొందిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులను ఆ పాఠశాల చైర్మన్ డాక్టర్ కె.సుధాకర్‌నాయుడు ఘనంగా సత్కరించారు.

ప్రజల వద్దకే పాలన



సర్టిఫికెట్లను అందజేస్తున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి

పాకాల: సంక్షేమ పథకాలతో ప్రజల వద్దకే పాలన అందించడమే లక్ష్యంగా జగనన్న ప్రభుత్వం పరిపాలన కొనసాగిస్తోందని చంద్రగిరి ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్, తుడా చైర్మన్ డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని ఉప్పరపల్లి, రమణయ్యగారిపల్లి పంచాయతీలలోని సచివాలయంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ అర్హులైన ఏ ఒక్కరికి నష్టం జరగకూడదని పేర్కొన్నారు. అర్హత కలిగిన ప్రతిఒక్కరికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందాలని వివరించారు. గ్రామ సచివాలయ సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేయాలని, అర్హులకు ఎక్కడ అన్యాయం జరిగినా సహించేది లేదని హెచ్చరించారు. చివరగా దరఖాస్తు చేసుకున్న వారికి ధ్రువీకరణ పత్రాలను ఎమ్మెల్యే చేతులమీదుగా అందజేశారు. ఎంపీపీ లోకనాథం, జెడ్పీటీసీ నంగా పద్మజారెడ్డి, సర్పంచులు గౌరీశంకర్‌రాజు, ఎంపీటీసీ సురేష్, ఎంపీడీఓ ప్రభాకర్, తహసీల్దార్ భాగ్యలక్ష్మి, పాల్గొన్నారు.

ప్రజాసేవకు చెవిరెడ్డి కుటుంబం అంకితం



వెంకటపతినగర్‌లో సర్టిఫికెట్లను అందజేస్తున్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

- చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

తిరుపతి రూరల్: చంద్రగిరి నియోజకవర్గ ప్రజల సేవకు చెవిరెడ్డి కుటుంబం అంకితమని వైఎస్సార్‌సీపీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం తుడా క్వార్టర్స్, దామినేడు, వెంకటపతినగర్, కొటాల, చంద్రగిరి -4 సచివాలయాల పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. వివిధ సేవలకు సంబంధించి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు సర్టిఫికెట్లు, ధ్రువపత్రాలను ఆయన పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు. జగనన్న సురక్షను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సీఎం జగనన్నను మళ్లీ ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు. మోహిత్‌రెడ్డి మాట్లాడుతూ నిరంతరం ప్రజా సంక్షేమం కోసం తపించే నాయకుడు చెవిరెడ్డి అని, ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటానని, ఆదరించాలని కోరారు. తిరుపతి రూరల్ మండలం పరిధిలో 1,738 సర్టిఫికెట్లు, చంద్రగిరి మండలం పరిధిలో 1,054 సర్టిఫికెట్లను అందజేశారు. జెడ్పీటీసీలు, ఎంపీపీలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

నా బిడ్డను మీ బిడ్డగా ఆదరించండి

- చెవిరెడ్డి లక్ష్మి



మంగళంలో మాట్లాడుతున్న చెవిరెడ్డి లక్ష్మి

తిరుపతి మంగళం: ఇన్నేళ్లు తన భర్త చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపిస్తూ ఎంతో ఆదరించారని, అయితే వచ్చే ఎన్నికల్లో నా బిడ్డ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని మీ బిడ్డగా ఆదరించి గెలిపించాలని చెవిరెడ్డి లక్ష్మి మంగళం గ్రామపంచాయతీ ప్రజలకు కోరారు. చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మి శనివారం మంగళం, పద్మావతినగర్‌లో మాజీ ఎంపీపీ చిలమంద మునికృష్ణ, సర్పంచ్ గంగారపు వరలక్ష్మి ఆధ్వర్యంలో గడప గడపలో ఆత్మీయ పలకరింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆమె ప్రతి గడపకు వెళ్లి అందరిని ఆత్మీయంగా పలకరిస్తూ వచ్చే ఎన్నికల్లో తమ బిడ్డ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఆదరించాలని అభ్యర్థించారు. ఎమ్మెల్యేగా చెవిరెడ్డి చేసిన సేవలను ఎలా మరిచిపోతామని, ఆయన బిడ్డను గెలిపించుకుని రుణం తీర్చుకుంటామని చెప్పారు. తిరుపతి రూరల్ డివిజన్ అధ్యక్షుడు నారాయణరెడ్డి, తిరుమలనగర్ పంచాయతీ అధ్యక్షుడు గుండ్రాజు శివశంకర్‌రాజు, రాంబాబు, ఉపసర్పంచ్‌లు బైరెడ్డి రమేష్, మల్లెమొగ్గల ఉమాపతి, తిరుమలప్రసాద్, ఎంపీటీసీలు లక్ష్మయ్య, లక్ష్మి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చిలమంద హరికృష్ణ, నేతలు తుంటి సుధాయాదవ్, గణేష్, నాని, పాల్గొన్నారు.

డెక్ స్లాబ్ పనులు చేపట్టండి

- కమిషనర్ హరిత



ఫ్లైఓవర్ పనులను పరిశీలిస్తున్న హరిత

తిరుపతి తుడా: తిరుపతి శ్రీనివాస సేతు ప్రాజెక్టు రైల్వే వంతెనపై జరుగుతున్న నిర్మాణ పనులను స్మార్ట్ సిటీ మేనేజింగ్ డైరెక్టర్ డి. హరిత అధికారులతో కలిసి శనివారం పరిశీలించారు. డెక్ స్లాబ్ పనులను వేగంగా చేపట్టి పూర్తిచేయాలని సూచించారు. కమిషనర్ హరిత మాట్లాడుతూ ఆగస్టు మొదటి వారంలోపు శ్రీనివాస సేతు పనులు మొత్తం పూర్తవుతాయన్నారు. ఆ వెంటనే పూర్తి స్థాయిలో ప్రారంభోత్సవం నిర్వహించి యాత్రికులు, నగర ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు. రైల్వే ఓవర్ బ్రిడ్జి పైన ఇప్పటికే మొత్తం ఆరు గడ్డర్లను అమర్చే ప్రకియ పూర్తి అయ్యిందని, గడ్డర్లపై డెక్ స్లాబ్ వేసిన అనంతరం దానిపై రోడ్డు వేస్తారన్నారు. మున్సిపల్ ఇంజినీర్ చంద్రశేఖర్, ఆఫ్కాన్ ప్రతినిధి స్వామి, ఏయికామ్ ప్రతినిధి బాలాజి పాల్గొన్నారు.

వేగంగా టీడీఆర్ బాండ్ల అందజేత..

మాస్టర్ ప్లాన్ రోడ్లతో స్థలాలు, ఇల్లు కోల్పోయిన బాధితులకు వేగంగా టీడీఆర్ బాండ్లను అందజేసేందుకు చర్య చేపట్టాలని కమిషనర్ హరిత టౌన్ ప్లానింగ్ అధికారులకు సూచించారు. ఈ మేరకు పలు ప్రాంతాల్లో మాస్టర్ ప్లాన్ రోడ్లను అధికారులతో కలిసి పరిశీలించారు. అదనపు కమిషనర్ సునీత, డీసీపీ శ్రీనివాసులురెడ్డి, ఏసీపీ బాలసుబ్రమణ్యం పాల్గొన్నారు.